ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంగ్రహం

సాధారణ పరిపాలన (ఓ.ఎం.-II) శాఖ – ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ భవన సముదాయం,వెలగపూడి – కమిషనర్, ఏపిసిఆర్‌డిఏ,విజయవాడ వారికి జనవరి 2018 నెల నుండి జనవరి 2019నెల కాలానికి ఐజిసి భవనాల నిర్వహణ నిమిత్తం చేసిన ఖర్చులకు గాను తిరిగి చెల్లించుట - రూ.1,58,00,403/- (రూ. ఒక కోటి ఎబై ఎనిమిది లక్షల నాలుగు వందల మూడు మాత్రమే)లకు ఉత్తర్వులు – మంజూరు చేయడమైనది

సాధారణ పరిపాలన (ఓ.ఎం .II) శాఖ

జి.ఓ.ఆర్ టి నం.645 **తేదీ : 20.03.2019**

పరిశీలించండి

కమిషనర్, ఏపిసిఆర్‌డిఏ,విజయవాడ వారి లేఖ తేదీ 18-03-2019 తో జత చేసిన ఖర్చులకు సంబందించిన జనవరి,2018 నుండి జనవరి 2019నెల వరకు బిల్లులు.

*****

ఉత్తర్వులు:

ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ భవన సముదాయం,ఐజిసి వెలగపూడి, కి సంబందించిన సాంకేతిక పరమైన సౌకర్యాలు, నిర్వహణ సేవలు నిమిత్తము జనవరి 2018 నెల నుండి జనవరి 2019 వరకు రూ. 1,84,21,559/-లు ఖర్చు చేసినట్లు పై సూచికలో కమిషనర్, ఏపిసిఆర్‌డిఏ,విజయవాడ వారు తెలియజేసియున్నారు. వీటికి సంబంధించిన ఖర్చు చేసిన వివరములతో కూడిన బిల్లులను సమర్పించి యున్నారు.

2. పై విషయాన్ని ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ భవన సముదాయం,ఐజిసి వెలగపూడి, కి సంబందించిన సాంకేతిక పరమైన సౌకర్యాలు, నిర్వహణ సేవలు నిమిత్తము జనవరి 2018 నెల నుండి జనవరి 2019 నెల వరకు రూ. 1,58,00,403/-(రూ. ఒక కోటి ఎబై ఎనిమిది లక్షల నాలుగు వందల మూడు మాత్రమే)లను కమిషనర్, ఏపిసిఆర్‌డిఏ,విజయవాడ వారికి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేయటమైనది.

3. పై పేరా (2) లో మంజూరైన ఖర్చులకు గాను ముఖ్య పద్దు “2052-సచివాలయ సాధారణ సర్వీసులు -090 - సచివాలయం ఎస్.హెచ్.(04) - సాధారణ పరిపాలన శాఖ -280-వృత్తిపరమైన సేవలు-284 – ఇతర ఖర్చులు.” నుండి పొందవచ్చును.

4. సాదారణ పరిపాలన శాఖ యొక్క క్లైమ్స్ – సి విభాగం వారు పై పేరా (2) లో మంజూరు చేసిన నిధుల మొత్తాన్ని డ్రా చేసి కమిషనర్, ఏపిసిఆర్‌డిఏ,విజయవాడ వారి లబ్దిదారుని కోడ్: 806698, ఎస్.బి.ఐ. బ్యాంకు ఎకౌంటు నెంబర్. 34628633712, ఐ.ఎఫ్.ఎస్.సి.కోడ్: ఎస్.బి.ఐ.ఎన్.0001008, విజయవాడ కు జమ చేయవలసినదిగా సూచించడమైనది.

5. ఆర్థిక శాఖ యొక్క యూఓ నెం.36022/68/2018-ఎఫ్ఎంయూజిఏడి.ఐ ద్వారా ఆర్థిక శాఖ అనుమతులు మంజూరు చేయుట జరిగినది.

(ఈఉత్తర్వు,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గవర్నర్ గారి పేరుతో వారి ఆదేశం మేరకు జారీచేయబడినది)

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి(రాజకీయ)

వరకు,

సాధారణ పరిపాలన(క్లెయిమ్స్ - సి) శాఖ.

కమిషనర్,ఏపిసిఆర్‌డిఏ,విజయవాడ.

సంచాలకులు, ఖజానా మరియు ఖాతాలు (ఆంధ్రప్రదేశ్), విజయవాడ.

చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, (ఆంధ్రప్రదేశ్), విజయవాడ.

ఉప చెల్లింపులు మరియు ఖాతాలు అధికారి, ఆంధ్రప్రదేశ్ సచివాలయం, వెలగపూడి.

అకౌంటెంట్ జనరల్, ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్

ప్రభుత్వ కార్యదర్శి(రాజకీయ) వ్యక్తిగత సిబ్బంది ఆఫీసు,

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి (ఓ.ఎం-II)